2. నీ కృపాసనంబు నొద్ద
శాంత మియ్యుము
పశ్చాత్తాప పడు నిన్ను
నాదరించుము.
3. నీదు పుణ్య మేను నమ్మి
యా శ యింతు నిన్
క్రుంగినట్టి నాదు నాత్మc
బ్రోవు ప్రేమతో
4. నాకు సుఖదాత వీవె
జీవదాతవే
యిహపరలములయందు
దిక్కు నీవెగా

- ఫ్రాన్సెస్ జేన్‌వేన్ ఆల్‌స్టీన్

అను : జాన్ అబెర్లీ

# విశ్వాసము

## 388 విశ్వాస ప్రార్థన

రా – సౌరాష్ట్ర (చాయ: మనసానందము) తా – ఆది

విశ్వాసముతో – వేcడెడి వారికి – విశ్వ మంతయును – వీల్పడును = శాశ్వత రాజ్య – మీశ్వరుc డాధ్యుcడు – శాశ్వత మగు నీ – శాసన మి చ్చెను ॥విశ్వా॥

1. బిడ్డలు తండ్రుల – వేడcగ నన్నము – బెడ్డ లిచ్చు వె – ఱ్ఱులు గలరే= దొడ్డ తండ్రి నిలc – దోడ్పా టడిగిన – నడ్డులేక విమ – లాత్మ నొసంగును ॥విశ్వా॥
2. నమ్మకమునc జెడు – నరులను గానము – నమ్మక చెడుదురు – నరులయ్యో= ఇమ్మహి సకల శు – భమ్ములు గలుగును – సమ్మతి వెతకcగ శాశ్వత రాజ్యము ॥విశ్వా॥
3. వెతకెడు వారికి – వెసc గృపc జూపును – గతిc గని వేడం – గాc దెర చున్ = సతతము యేసుని – చక్కని పేరట – హిత మతి వేcడగ – నెంత యు మేలగు ॥విశ్వా॥
4. బల మేమియుc గనc – బడ దాహా నే సలిపెడు భక్తిని – సతి మను చు = నలయకు నేలను – నావగింజ మరి నిలిపినc జెట్టయి – నింగికి నెదుగదె॥విశ్వా॥





5. అవిశ్వాసమున – నతి భీతులచే – నవిసి క్రుంగ నగు – నే మనసా = భువిc బాపాత్ములc – బ్రోచెదు ప్రభు కృపc – జవిc జూడుము నుతి – సల్పుచు వేగమే ॥విశ్వా॥

- ఎ.జెకర్యా

## 389 విశ్వాస ఫలితములు

రా – జంఝూటి తా–అట

విశ్వాస ఫలితములు – విశదమ్ముగా నీకు వివరింతు విను క్రైస్తవా = విశ్వాస వంతునికి – విశ్వమ్ములోపల మ – వశ్యమ్మొదవు క్రైస్తవా ॥విశ్వా॥

1. ఫలములన్నిటిలోన – ప్రాముఖ్యమైనట్టి – ఫలమది పాప క్షమమే = విలువైన యీ ఫలము – గలుగు నరునికి ముక్తి – దొలగ దతనికి క్షేమమే ॥విశ్వా॥
2. దానములలోను ప్ర– ధానమనబడు సమా – ధానమును గల్గించును= మాని తమ్ముగ సమా – ధానమును భువిదివుల – మహితుతో గల్గించును ॥విశ్వా॥
3. నరక పాత్రులమైన – నావంటి నీవంటి – దురిత జీవుల కెల్లను = గౌఱతలన్నియు దీర్చ – నిరత జీవము నియ్య – నిశ్చయమ్మిది చెల్లును ॥విశ్వా॥
4. ముత్తెమ్మునకు వలెనె – మురికి గప్పcగబడిన – చిత్తమును చిత్రవిధిగా = రత్నమువలె మిగుల – రంజిల్లc జేసెడి ప–విత్రాత్మ మనకొదవుగా ॥విశ్వా॥
5. మేరలేని దోష – కారులమై ప్రభుకు – దూరముగc దొలగియున్న = వారమగు నను నిన్ను – చేరంగ బిలిచి కు – మారత్వమొసంగు నన్న ॥విశ్వా॥
6. సేగు క్రియలను జేసి – పోగొట్టుకొన్నట్టి – క్షేమ రాజ్యపు హక్కులన్ = బాగుగ మనకిచ్చి – బాంధవ్య మొనరించు – భగవంతునికి మనకున్ ॥విశ్వా॥